# యూని లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించాలి

**గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషా**

వరంగల్,డిసెంబర్ 16 : కుడా ఆధ్వర్యంలో ఉనికిచర్లలో చేపట్టిన యూని లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం లేఅవుట్‌ను సందర్శించిన ఆయన ఆ ప్రాంతంలో డ్రైనేజీ, పైపులైన్, విద్యుత్ పనుల పురోగతిని పరిశీలించారు. గ్రేటర్ పరిధిలో తొలిసారిగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో లే అవుట్‌లోని అన్ని ప్లాట్లకు డ్రైనేజీ, తాగునీటి సరఫరా, విద్యుత్ పైపులైన్లను అండర్ గ్రౌండ్ ద్వారా అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను జనవరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్ రావు, డీఈ, ఏఈ, కాంట్రాక్టర్లు ఉన్నారు. కాగా, నగరంలోని పలు డివిజన్లలో పూర్తయిన అభివృద్ధి పనులు, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి కమిషనర్ పరిశీలించారు. బాలసముద్రంలో నిర్మించిన సీసీ రోడ్డు, నందిహిల్స్‌లో కల్వర్టు, డ్రైనేజీ, న్యూశాయంపేటలో డ్రైనేజీ, గోకుల్‌నగర్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. అలాగే, బహుళ అంతస్తుల భవనాల అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకు ముందు క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డీఈ సంతోష్‌బాబు, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీర్, సుష్మ, ఏఈలు కార్తిక్ రెడ్డి, ఆజ్మీరా శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో పలు డివిజన్లలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరపల్ల రవి శనివారం గ్రేటర్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

లే అవుట్ ప్రాంతంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

## అదనపు కలెక్టర్‌గా రాధిక గుప్తా బాధ్యతలు స్వీకరణ

హనుమకొండ, డిసెంబర్ 16 : హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా రాధిక గుప్తా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అలాగే, అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్‌తోపాటు పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కలెక్టర్‌తో రాధిక గుప్తా

రిజ్వికి పుష్పగుచ్ఛం ఇస్తున్న యూనియన్ నాయకులు

## ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీని కలిసిన యూనియన్ నాయకులు

హనుమకొండ సబర్బన్, డిసెంబర్ 16; టీఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ ఎస్ఏఎం రిజ్వికి టీఎస్ ఈఈ యూనియన్-327 (ఐఎన్‌టీయూసీ) నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ ట్రాన్స్‌కో సెక్రటరీ రమేశ్, సీనియర్ నాయకులు సాధం రామకృష్ణ రావు, టీఎస్ జెన్‌కో ప్రెసిడెంట్ పీ మాధవరావు, ఆర్‌పీ రాజ్‌కుమార్, సాంబమూర్తి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఈ-ఆఫీస్ విధానంపై శిక్షణ

హనుమకొండ, డిసెంబర్ 16 : ఈ -ఆఫీస్ విధానంపై ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి కలెక్టరేట్‌లో శనివారం శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఈ-ఆఫీస్ విధానం అమలు చేసేందుకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ ఆఫీసర్ విజయ్ కుమార్, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీధర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌వో గణేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేసెక్టమీ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎంహెచ్‌వో

వరంగల్, డిసెంబర్ 16 : వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 వరకు నిర్వహిస్తున్న వేసెక్టమీ ఆపరేషన్ల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు కోరారు. శనివారం పోచమ్మకుంట యూహెచ్‌సీలో శిబిరాన్ని నిర్వహించారు. 16 మందికి డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా ఆపరేషన్లు చేశారు. డాక్టర్ దీప్తి, వేముల ఆశోక్‌రెడ్డి, ఎస్‌వో ప్రసన్నకుమార్, సీహెచ్‌వో మాధవరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల అందజేత

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడుతున్న ఉద్యోగులను హనుమకొండ డిపో మేనేజర్ బీ ధరంసింగ్ అభినందించారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసానికి సంబంధించిన ప్రగతి చక్రం అవార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం డిపోలో జరిగింది. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ పురోగతి సాధించడంలో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమన్నారు. అధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లు, ఎక్కువ మైలేజీ తెచ్చిన డ్రైవర్లు, టీం డ్రైవర్లు, మెకానిక్‌లను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్‌వైజర్ వీ చంద్రశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ సూపర్‌వైజర్లు రవీందర్, పులి సదానందం పాల్గొన్నారు.

ప్రగతి చక్రం అవార్డులతో ఆర్టీసీ ఉద్యోగులు

జయపాల్‌ను పరామర్శిస్తున్న అరూరి రమేశ్

## మజ్జిగ జయపాల్‌కు మాజీ ఎమ్మెల్యే అరూరి పరామర్శ

ఐనవోలు, డిసెంబర్ 16 : బీఆర్ఎస్ మండల నాయకుడు మజ్జిగ జయపాల్ కాలికి ఇటీవల గాయం కావడంతో దవాఖానలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా, బాధితుడిని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి రవీందర్, బండి రజిని, ఎంపీటీసీ కల్పన, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, నాయకులు సురేశ్, నరేశ్ ఉన్నారు.

## కిట్స్‌లో వైద్య శిబిరం

హసన్‌పర్తి, డిసెంబర్ 16 : స్టాప్ క్లబ్ హెల్తీయన్స్ వెల్‌నెస్ కంపెనీ వరంగల్ సహకారంతో ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాలలో సిబ్బంది కోసం శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, క్లబ్ ప్రెసిడెంట్, సెంటర్ ఫర్ స్క్వేర్ ఆర్ఈడీహెడ్ ప్రొఫెసర్ రాజనరేందర్‌రెడ్డి, సెక్రటరీ చిరంజీవి, ప్రభాకరాచారి పాల్గొన్నారు.

## 'సమయపాలన పాటించాలి'

రాయపర్తి, డిసెంబర్ 16 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఇన్‌చార్జి ఎంఈవో నోముల రంగయ్య ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా విధిగా హాజరవుతూ విద్యా సంక్షేమం, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని కోరారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సిబ్బంది జేరిపోతుల యాకయ్య, అయిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాయిస్ డబ్బింగ్‌లో శిక్షణ తరగతులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : హైదరాబాద్ పీవీఆర్ డబ్బింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సినిమా, టీవీ రంగాలకు సంబంధించి వాయిస్ ఓవర్(డబ్బింగ్) శిక్షణా తరగతులు ఈ నెల 22 నుంచి 31 వరకు హనుమకొండలోని ఆదర్శ లా కాలేజీలో నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ అండ్ ట్రైనర్ పూసపాటి వినోద్‌కుమార్ రాజు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసక్తి గలవారు 74162 22599, 76740 92927 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మాడ సునీల్, బాలకృష్ణ పాఠక్, అంజన్‌కుమార్, శైలజ, పూసపాటి ఉమాదేవి, పంతుల సుధా మాధురి పాల్గొన్నారు.

## కేయూ జువాలజీ ప్రొఫెసర్ సమ్మయ్యకు అవార్డు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : కాకతీయ యూనివర్సిటీ జువాలజీ ప్రొఫెసర్ చింత సమ్మయ్యకు నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ ఫెలోషిప్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2023 లభించింది. ఈ సందర్భంగా ఆయన లక్నోలోని నేషనల్ బొటానికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో న్యూఢిల్లీకి చెందిన నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ అవార్డును అందుకున్నారు.

## నేడు పబ్లిక్‌గార్డెన్‌లో క్రిస్మస్ సంగీత సంబురం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివారం సాయంత్రం 6 గంటలకు క్రిస్మస్ సంగీత సంబురం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రెవ డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ గీత రచయిత, సంగీత దర్శకుడు డాక్టర్ ఏఆర్ స్టీవెన్సన్ పాల్గొని క్రిస్మస్ గీతాలు ఆలపిస్తారని పేర్కొన్నారు. త్రినగరాల్లో సేవకులు హాజరుకావాలని కోరారు.

## ఇంటర్ వర్సిటీ పోటీల్లో ఆర్ట్స్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

హనుమకొండ, డిసెంబర్ 16 : సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం విద్యార్థి సయ్యద్ ముబీన్, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి రెహానా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య తెలిపారు. చండీగఢ్ విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ వర్సిటీ రెజ్లింగ్ పోటీలో కేయూ తరపున పాల్గొని ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విద్యార్థులను ప్రిన్సిపాల్ తన చాంబర్‌లో అభినందించారు. కార్యక్రమంలో పీడీ డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపాల్ అయిలయ్య

## జాతీయ స్థాయి యోగా పోటీలకు భాను

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 16 : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఎస్ భాను ఎంపికైనట్లు ప్రముఖ యోగా గురువులు ఏ సునీత, పోశాల శ్రీనివాస్ తెలిపారు. చేర్యాలలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్(ఎంపీసీ) మొదటి సంవత్సరం చదువుతున్న భాను నల్లగొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఆమె ఇంతకు ముందు ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో కూడా పాల్గొన్నట్లు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన భాను జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్న సందర్భంగా యోగా గురువులు సునీత, శ్రీనివాస్ ఆమెను సన్మానించారు. అలాగే, హరితయోగా శిబిరం సాధకులు ఆర్థికసాయం అందజేశారు.

భానుని సన్మానిస్తున్న గురువులు

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

వేలేరు,డిసెంబర్ 16; మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని దొనికెల అర్చన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌వో స్రవంతి, పీఈటీ కిరణ్మయి తెలిపారు. అర్చన అండర్-17 బాలికల విభాగంలో ఈ నెల 4న మానుకోటలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్చనను శనివారం ఉపాధ్యాయులు అభినందించారు.

అర్చన

## యూత్ ఫెస్టివల్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

వరంగల్, డిసెంబర్ 16 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన యూత్ ఫెస్టివల్‌లో హనుమకొండ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి దక్కింది. హెచ్ఐవీ ఎయిడ్స్, టీబీ, బ్లడ్ డోనేషన్లపై అవగాహన పెంపొందించడంలో భాగంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ వారి ఆదేశాల మేరకు జిల్లా నుంచి విద్యార్థులు యూత్ ఫెస్టివల్‌కు వెళ్లారు. అక్కడ నిర్వహించిన క్విజ్ పోటీల్లో తొమ్మిది రాష్ట్రాల నుంచి విద్యార్థులతో పోటీ పడి జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయిలో జిల్లా కీర్తిని నిలిపిన విద్యార్థులకు డీఎంహెచ్‌వో సాంబశివరావు, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్‌మోహన్‌రావు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. మొదటి స్థానంలో నిలిచిన జిల్లాకు చెందిన గండి సహస్ర, నలిమెల అక్షయకు రూ.50 వేల నగదు, ట్రోఫీలను న్యాకో అధికారి సుచి గౌతమ్, ఛత్తీస్‌ఘడ్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జీజే రావు అందజేశారు. రీజినల్ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థులను జిల్లా డాప్కో టీం స్వప్న మాధురి, కమలాకర్, రామకృష్ణ, రమేశ్ అభినందించారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

## ఓటరు జాబితా సమగ్రంగా ఉండాలి

హనుమకొండ, డిసెంబర్ 16 : జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఓటరు జాబితా సవరణపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో రమేశ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో రక్తదానం శిబిరం

హనుమకొండ, డిసెంబర్ 16 : విజయ దివస్ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్‌లో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.చైర్మన్ డాక్టర్ పీ విజయ్ చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా సభ్యులు డాక్టర్ ఎం శేషుమాదవ్, బ్లడ్ సెంటర్ డాక్టర్ మదన్ మోహన్‌రావు, జీవితకాల సభ్యులు కుసుమ శ్యామసుందర్, ఈశ్వర్, రవి వర్మ, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కన్నె రాజు(స్విమ్మర్ రాజు) పాల్గొన్నారు.